నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES



సోన్ మండలంలోని పోచంపాడ్‌లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పూజలు చేస్తున్న మంత్రులు కేటీఆర్, అల్లోల



నిర్మల్‌లో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

## ‘అల్లోల’ను మళ్లీ గెలిపించాలి..

సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు, నిత్యం జనం మధ్య ఉండే జననేత, అన్న ఇంద్రకరణ్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలి. అల్లోలతోపాటు విఠల్‌రెడ్డి, జాన్సన్ నాయక్‌లను కూడా గెలిపించి, మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలి. నిర్మల్ జిల్లాకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం, ప్యాకేజీ 27 పనులు పూర్తి కావడం, నిర్మల్ జిల్లా ఏర్పాటుకావడం తమ ప్రభుత్వ ఘనతే. మచ్చలేని నాయకుడు ఇంద్రకరణ్‌రెడ్డికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

*- ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు కేటీఆర్*



## తారక రాముడి.. మాటలకు జన స్పందన..

- అభివృద్ధిని చూసి కడుపునిండా ఓట్లు వేసి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించండని కేటీఆర్ కోరడంతో జనం నుంచి స్పందన వచ్చింది.
- ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ పేరును మంత్రి కేటీఆర్ ప్రస్తావించినప్పుడు ప్రజలు కేకలు వేస్తూ చప్పట్లు కొట్టారు. జర్ర ఆగుండ్రి.. మీరంతా జాన్సన్ మనుషులని తెలుస్తుందనడంతో చప్పట్లు రెట్టింపయ్యాయి.
- కరంటు సక్రమంగా ఇస్తలేరంటూ ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపోళ్లకు ఓ 30 బస్సులు పెడుతం. ఏ ఊరికైన వెళ్లి వరుసగా నిలబడి కరంటు తీగలు పట్టుకోండి.. రాష్ట్రానికి దరిద్రం పోతుందనడంతో నవ్వులు విరబూశాయి.



దిలావర్‌పూర్ : డెలివరీ సిస్టర్న్‌వద్ద గోదావరి జలాలకు పూజలు చేస్తున్న మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

# అబ్బుర పడేలా.. అద్భుత ప్రగతి

- మెడికల్ కాలేజీ.. 350 పడకల దవాఖాన వచ్చింది..
- నీళ్ల కోసం రోడ్ల మీద యుద్ధాలు చేసే గోస తప్పింది..
- ప్రణాళికాబద్ధంగా నిర్మల్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం..
  - ఎవరు నష్టపోకుండా అందరినీ సంప్రదిస్తాం..
- ఎమ్మెల్యేలుగా ఐకే రెడ్డి, విఠల్‌రెడ్డి, జాన్సన్ నాయక్, అనిల్ జాదవ్, జోగు రామన్నలను గెలిపించండి..
- నిర్మల్ పర్యటనలో మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్
- కాళేశ్వరం ప్యాకేజీ 27 ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి
- పోచంపాడ్‌లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మధ్య పేజీలో

### మంత్రి అల్లోల హయాంలోనే నిర్మల్ జిల్లా ఏర్పడింది..

“**నిర్మల్ పర్యటనకు** వస్తున్న సమయంలో హెలికాప్టర్ నుంచి పట్టణాన్ని వీక్షిస్తే అద్భుతంగా అనిపించింది. ఆ కలెక్టరేట్, రెండు పడకల ఇండ్లు, మెడికల్ కాలేజీ, హాస్పిటల్స్ భవన నిర్మాణాలు అబ్బుర పడేలా ఉన్నాయి.. పదిహేనేండ్ల క్రితం చూసిన నిర్మల్‌కు.. ఇప్పుడు చూస్తున్న నిర్మల్‌కు చాలా తేడా ఉంది..’ అని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) ఉద్ఘాటించారు. బుధవారం నిర్మల్ పర్యటనలో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ-27 ఎత్తిపోతల పథకం, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, పలు అభివృద్ధి పనులకు మంత్రి అల్లోలతో కలిసి కేటీఆర్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. పట్టణాభివృద్ధి ప్రణాళికాబద్ధంగా రైతులకు నష్టం జరుగకుండా చూస్తామన్నారు. తప్పకుండా మీ అందరితో సంప్రదించాకే.. ఏమన్న అభ్యంతరాలు ఉంటే వాటిని కూడా పరిష్కరించేలా చేస్తా అని పేర్కొన్నారు. ఎవరికీ కూడా అన్యాయం జరగని వ్వమన్నారు. వచ్చే ఎన్నికల్లో జాన్సన్ నాయక్, అనిల్ జాదవ్‌ను.. అల్లోల, రామన్న, విఠల్‌రెడ్డిలను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

*- మంచిర్యాల ప్రతినిధి/నిర్మల్, అక్టోబర్ 4(నమస్తే తెలంగాణ)*



## ఉద్యమ నేతకు ఘన నివాళి

- బీఆర్‌ఎస్వీ నాయకుడు మల్లికార్జున్ పాడెమోసిన విప్ సుమన్, మాజీ ఎమ్మెల్సీ పురాణం ..2లో
- కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం
- అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు

కోటపల్లి మండలం లింగన్నపేటలో తెలంగాణ ఉద్యమ విద్యార్థి నేత మల్లికార్జున్ పాడె మోస్తున్న విప్ సుమన్, మాజీ ఎమ్మెల్సీ పురాణం



## నెరవేరిన కల

- చెన్నూర్ రెవెన్యూ డివిజన్.. అస్నాద్, పారుపల్లి మండలాల ఏర్పాటు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఫలించిన ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషి
- సర్వత్రా హర్షాతిరేకాలు

చెన్నూర్ రెవెన్యూ డివిజన్, అస్నాద్, పారుపల్లి మండలాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు ..2లో